క్లుప్తంగా

నేడు 330 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

భీమవరం(వత్సవాయి): మండలకేంద్రం వత్స వాయి తరువాత పెద్ద గ్రామమైన భీమవరం లో 330మంది పేదలకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే, విప్ సామినేని ఉదయభాను శని వారం ఇళ్లపట్టాలు పంపిణీ చేయనున్నారు. అనంతరం ఆయన టోల్‌ప్లాజా సమీపంలో రూ.2.85 కోట్లతో హైవేను ఆనుకుని నిర్మించ నున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి శంకుస్థా పన చేయనున్నారు.

కొణకంచిలో ..

పెనుగంచిప్రోలు: మండలంలోని కొణకంచిలో పూర్తయిన సీసీ రోడ్లు, డ్రైనేజీ, వేదాద్రి కృష్ణానది వద్ద నుంచి కొణకంచి వరకు ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్, నాడు–నేడు పథకం ద్వారా నిర్మించిన పాఠశాల భవనాలను శనివారం ప్రారంభించనున్నట్లు వైస్ ఎంపీపీ కనగాల శ్రీని వాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను హాజరై ఆయా అభివృద్ధిపనులను ప్రారంభిస్తారని వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మవారి ఆలయానికి చెందిన మునేరు అవతల మామిడి తోటల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న అమ్మవారి కల్యాణం సందర్భంగా దీక్షా స్వాములకు అన్నదానం నిర్వహించేందుకు తోటలో రోడ్లు నిర్మాణంతో డ్రోజర్‌తో చెత్త తొలగించే కార్యక్రమం చేపట్టినట్లు వివరిం చారు. ఆలయ ఈఈ వైకుంఠరావు, ఏఈ రాజు, పాలకవర్గ సభ్యులు బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే లక్ష్యం




నందిగామ: డివిజన్ పరిధిలో ప్రమాదాల నివా రణే లక్ష్యంగా చర్యలు తీసుకోనున్నట్లు ఏసీపీ బి.రవికిరణ్ తెలిపారు. నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగే పలు ప్రాంతాలను శుక్ర వారం ఆయన పరిశీలించి, స్థానిక పోలీసు లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రమా దాల నివారణకు అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఇన్‌స్పెక్టర్ హనీష్ ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్



నందిగామ: ఆటోడ్రైవర్లు వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆర్టీవో ఎం.పద్మావతి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించడంతోపాటు ప్రమాదాల నివార ణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆర్టీవో మాట్లా డుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థా నాలకు చేర్చడమే లక్ష్యంగా ఆటోడ్రైవర్లు బాధ్య తగా వ్యవహరించాలని సూచించారు. ఎంవీఐ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



జుజ్జూరు(వీరులపాడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథ కాలు అందిస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తు న్నారని ఎంపీపీ కోటేరు లక్ష్మి కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలాభివృద్ధిపై చర్చించారు. ఈసందర్భంగా ఎంపీపీ లక్ష్మి మాట్లాడుతూ అధి కారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. వైస్ ఎంపీపీలు నాగుల్‌మీరా, వేమూరి ఆదాం, ఎంపీటీసీ సభ్యులు ఇప్పల సత్యనారాయణరెడ్డి, తోట నారాయణరావు, శీలం రమణారెడ్డి, వేమిరెడ్డి కోటేశ్వరి, పల్లెపోగు మార్తమ్మ, మోండ్రు బాయమ్మ, యాదాల సుజాత, ఎంపీడీవో శివపార్వతి, వైద్యాధికారులు గౌతమ్, దీపిక, సర్పంచులు రమావత్ కోటి, మారపాక మహాలక్ష్మి, నిప్పులపల్లి శాంతమ్మ, బందెల రాణి, నంద్రు సౌజన్య, పత్తిపాటి మల్లికా ర్జునరావు, చెంద్యాల రామకృష్ణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళల జీవితాల్లో సంక్షేమ కాంతులు

- మహిళా సాధికారతకు సీఎం జగనన్న ప్రభుత్వం పెద్దపీట
- మహిళలకు కోట్లాది రూపాయలు అందజేత
- వ్యాపారాలు, కుటీర పరిశ్రమలకు తోడ్పాటు
- ప్రగతిపథంలో మహిళలు

పెనుగంచిప్రోలు: రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. నవరత్నాలు అమలులో మహిళలకే పెద్దపీట వేసింది. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం, జగనన్న తోడు, స్త్రీనిధి...ఇలా పలు పథకాలతోపాటు కుటీర పరిశ్రమలకు ప్రోత్సా హకాలు, రాయితీలు అందిస్తోంది. ఒక్కో మహిళకు నాలుగైదు పథకాల ద్వారా లబ్ధిచేకూరింది. నాలు గున్నరేళ్లగా వివిధ పథకాల కింద ప్రభుత్వం అంది స్తున్న ఆర్థిక సాయాన్ని మహిళలు సద్వినియోగం చేసు కుంటూ పలు కుటీర పరిశ్రమలు, కిరాణా దుకా ణాలు, డెయిరీ ఫాంలు, బొమ్మల దుకాణాలు నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. కుటుంబానికి అండగా ఉంటూ జీవనఉన్నతికి బాటలు వేసుకుంటున్నారు.

మహిళలకు రూ.147.37కోట్ల రుణాలు..

పెనుగంచిప్రోలు మండలంలో మొత్తం 15 గ్రామ పంచాయతీలుండగా 41గ్రామసంఘాలు ఉన్నాయి.



అనిగండ్లపాడులో పరదా పట్టాలు కుడుతున్న ఆదిలక్ష్మి

వీటిల్లో 1491 స్వయం సహాయక సంఘాలు ఉండగా 15,002 మంది సభ్యులు ఉన్నారు. వీరందరికీ డ్వాక్రా రుణాలుగా ఈ నాలుగున్నరేళ్లలో సుమారు రూ.147.37కోట్ల రుణసాయం అందింది. ఈ రుణాలకు వడ్డీని సైతం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమే చెల్లిస్తోంది. అంతేకాకుండా నవ రత్నాల పథకాల్లో మహిళలనే కీలక భాగస్వా ము లుగా చేసి మహిళల ఆర్థికస్వావలంబనే రాష్ట్రప్రగతిలో కీలకమని పేర్కొంటూ అనేక పథకాల ద్వారా సీఎం జగనన్న ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో ఏటా కోట్లాది రూపాయలను అందిస్తోంది. పెనుగంచి ప్రోలు మండలంలో ఆయా పథకాల ద్వారా మహి ళలకు రూ.68.80కోట్లను డీబీటీ పద్ధతిలో వారి బ్యాం కు ఖాతాల్లో జమచేసింది.

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా...

వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఆర్థిక సహకారం



పెనుగంచిప్రోలులో దుకాణం నిర్వహిస్తున్న చేని మేరీ

అందించటంతోపాటు వ్యాపారరం గంలో రాణించేలా మెళకువలు కూడా నేర్పిస్తున్నారు. మండలంలో వైఎస్సార్ ఆసరా పథకం కింద 49,612 మందికి రూ.42.10 కోట్ల రుణమాఫీ జరిగింది. ఎన్నికల ముం దు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలు గేళ్లలో డ్వాక్రా మహిళల రుణమాఫీ చేసి మాటతప్పని నేతగా నిలిచారు. 45–60ఏళ్ల మధ్య వయస్సుగల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు ఏటా రూ.18,750 చొప్పున నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తూ నాలుగేళ్లలో రూ.75 వేలు ఉచితంగా అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు తోడు బ్యాంక్ లింకేజీ రుణాలతో మహిళలు కంప్యూటర్ డిజైనింగ్ యం త్రాలు, గేదెల ఫాంలు, పరదా పట్టాల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. గేదెలు, గొర్రెలు పెంచకుంటున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిచే ఆర్థికసాయంతో మహిళలు ఆయా రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సాయంతోనే తాము ఆర్థికం గా నిలద్రొక్కుకున్నామంటూ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

సీఎం జగనన్న పాలనలో పెనుగంచిప్రోలు మండలంలో మహిళలకు కలిగిన లబ్ధి..

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి(కోట్లలో)
వైఎస్సార్ ఆసరా	49,612	రూ.42.10కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ	44,780	రూ. 3.63
బ్యాంక్ లింకేజీ రుణాలు	37,800	రూ.147.37
స్త్రీనిధి	3,263	రూ. 11.75
ఉన్నతి	1,789	రూ. 2.72
జగనన్న తోడు	16,790	రూ. 1.67
వైఎస్సార్ చేయూత	2,723	రూ. 5.10
హౌసింగ్	523	రూ. 1.83
మొత్తం	1,57,280	68.80 కోట్లు

హాయిగా జీవిస్తున్నాం



ఆసరా కింద నాలుగేళ్లలో రూ.52 వేలు రుణమాఫీ అయింది. బ్యాంక్ లింకేజీ కింద రూ.1.50 లక్షలు రుణంగా అందించారు. ఉన్నతి కింద రూ.40వేలు వచ్చాయి. ప్రభుత్వం అందిస్తున్న డబ్బులను పరదా పట్టాల తయారీకి ఉపయోగిస్తున్నా. పరదా పట్టాల తయారీతో వచ్చే ఆదాయంతో పెద్ద కుమార్తెకు పెళ్లి చేశాను. చిన్న కుమార్తెను చదివిస్తున్నాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు రుణాలను సద్వినియోగం చేసుకుంటూ హాయిగా జీవిస్తున్నాం.

– భూక్యా ఆదిలక్ష్మి, అనిగండ్లపాడు

సీఎం జగనన్నకు కృతజ్ఞతలు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇప్పటివరకు మూడు విడతల్లో వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.56, 250 పొందాను. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గ్రామం లోని శ్రీతిరుపతమ్మవారి ఆలయం వద్ద బొమ్మల దుకాణం పెట్టుకు న్నాను. షాపు ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబానికి ఆర్థిక చేయూత అందిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి జగనన్నకు కృతజ్ఞతలు.

– గుర్రాల ధనలక్ష్మి, పెనుగంచిప్రోలు

మహిళలకు పెద్దపీట



మహిళలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకో లేం. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత వంటి పథకాల ద్వారా ప్రభుత్వం మహి ళలకు కొండంత అండగా నిలుస్తోంది. వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతోంది. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యం తోనే సీఎం జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నింటిలోనూ మహిళలను ప్రధాన లబ్ధిదారులుగా ఎంపిక చేస్తోంది.

– కాకాని పద్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న విప్ ఉదయభాను, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

జగ్గయ్యపేట అర్బన్: గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి ఎం తో కృషిచేయడంతోపాటు వారికి అనేక ఉన్నత పదవులు కేటాయించారని విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. తన నివాసంలో శుక్రవారం ఆయన ఏపీ నాయీబ్రాహ్మణ సం క్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉదయభాను మాట్లాడు తూ గతంలో నాయీ బ్రాహ్మణులు తమ హక్కుల గురించి అడిగితే అప్పటి సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తోకలు కత్తిరిస్తా అంటూ అవహేళన చేశారని గుర్తుచేశారు. సీఎం జగనన్న రాష్ట్రంలోని దేవస్థానాల ట్రస్టుబోర్డు సభ్యుల నియామకాల్లో నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పిం చారని వివరించారు. నాయీబ్రాహ్మణ సంఘ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కొలిపాక రాము, కనిగిరి సుబ్బారావు, ఏలూరి శ్రీను, దేవ రకొండ శ్రీను, కొలిపాక వీరస్వామి, వెంకట రావు, నరసింహారావు, కామేపల్లి కుమార్, కని గిరి భాను, చిన్న రంగారావు పాల్గొన్నారు.

విప్ ఉదయభానును కలిసిన తహసీల్దార్

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట మండల నూతన తహసీల్దార్‌గా బదిలీపై వచ్చిన జీవీ.శేషగిరి ఎమ్మెల్యే ఉదయభానును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అంద జేశారు. ఉదయభాను ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయన వెంట డీటీ నాగరాజు, ఆర్ఐ ఉప్పెల్లి ఆనందబాబు సిబ్బంది పాల్గొన్నారు.

అంబోజి కృష్ణ మృతి తీరనిలోటు

విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: వత్సవాయి మండలం, లిం గాల గ్రామ సచివాలయ కన్వీనర్, వైఎస్సార్ సీపీ నాయకుడు అంబోజి వెంకటకృష్ణ రోడ్డుప్రమాదం లో ఆకస్మికంగా మృతిచెందడం పార్టీకి తీరనిలోటు అని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో అంబోజి కృష్ణ భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే ఉదయభాను శుక్రవారం సందర్శించి ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విప్ ఉద యభాను మాట్లాడుతూ అంబోజి కృష్ణ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కృష్ణ కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా రూ.5లక్షలు, పార్టీ తరఫున



అంబోజి కృష్ణకు నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

మరో రూ.5లక్షలు అందజేయడంతోపాటు వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన కృష్ణ అంతిమయాత్రలో విప్ ఉదయ భాను, నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం



జుజ్జూరులో నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కార్యక్రమానికి హాజరైన డ్వాక్రా సంఘాల సభ్యులు, నాయకులు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

జుజ్జూరు(వీరులపాడు): మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొ న్నారు. మండలంలోని జుజ్జూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల డ్వాక్రా సంఘ సభ్యులకు శుక్రవారం ఆయన వైఎస్సార్ ఆసరా పథకం కింద నమూనా చెక్కులను అందజేశారు. ముందుగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహన రావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మహిళా సంక్షేమం, ప్రగతిని విస్మరించి పాలన సాగిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నార న్నారు. మహిళలు బాగుంటే కుటుంబం, తద్వారా సమాజం మెరుగుపడుతుందనే సము న్నతలక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి సంక్షేమ పథకంలోనూ మహిళలను భాగస్వాములనుచేస్తూ మహిళా పక్షపాతిగా పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు.

మండలంలోని 1,055 స్వయం సహాయక సం ఘాల్లోని 10,498 మంది మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రూ.35కోట్లు లబ్ధి చేకూరి నట్లు తెలిపారు. ఒక్క నాలుగోవిడతలోనే ఏకంగా రూ. 8.75 కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాలకు జమయ్యాయని వివరించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..

వైఎస్సార్ ఆసరా ద్వారా రాష్ట్రంలోని డ్వాక్రా మహి ళలందరికీ రూ.25వేల కోట్లను అందజేయడంపై హర్షం వ్యక్తంచేస్తూ డ్వాక్రామహిళలతో కలిసి ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కర్ల రాణి, సర్పంచి రమావత్ కోటి, మారపాక మహాలక్ష్మి, , వైస్ ఎంపీపీ షేక్ నాగుల్ మీరా, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో శివపార్వతి, తహసీల్దార్ రాజకిషోర్, డీటీ ఆంజనేయులు, ఏపీఎం యెహో షువా, నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

జగనన్నకు మెండుగా ప్రజల ఆశీస్సులు



పెండ్యాలలో సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

పెండ్యాల(కంచికచర్ల) : రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరాలంటే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని, ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ మొం డితోక జగన్‌మోహనరావు కోరారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో శుక్రవారం ఆయన గడపగడ పకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిం చారు. వారి యోగక్షేమాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ఆయా పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండ ర్‌ను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ సీఎం జగ నన్న ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రూ.లక్ష నుంచి ఎనిమిది లక్షల వరకు లబ్ధి చేకూరిందని తెలి పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటికే పాలనను తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌దేనని కొనియాడారు. ఇలా పేదల అభ్యున్నతికి కృషిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు ఆశీస్సులు మెం డుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యులు షేక్ బదేహజరత్, మాజీ సర్పంచి షేక్ ఖాజామియా, మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ చాన్‌బహదూర్, నాయకులు షేక్ పీర్‌సామియా, నిస్సార్‌పాషా, ఎం ఎఫ్, షేక్ గౌస్, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం , వీఆర్వో వనిత, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో తారు రోడ్ల నిర్మాణం

నేడు ప్రారంభించనున్న ఉదయభాను

భీమవరం(వత్సవాయి): మండలంలోని లింగగూడం –పెనుగంచిప్రోలు వెళ్లే రోడ్డును రూ.కోటితో తారు రోడ్డు నిర్మాణం చేశారు. గతంలో ఈరోడ్డు అధ్వానం గా ఉండటంతో రంగుల మహోత్సవం సమయంలో శ్రీ గోపయ్యసమేత లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారు, సహదేవతల విగ్రహాలు తిరుగుప్రయాణంలో ఆన వాయితీ ప్రకారం చిల్లకల్లు, భీమవరం మీదుగా పెను గంచిప్రోలు చేరుకుంటాయి. ఈరోడ్డు అధ్వానంగా ఉండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులుపడేవారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విప్ ఉదయభాను డీఎంఎస్ నిధులు రూ.కోటితో తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. అదేవిధంగా చిల్లకల్లు రహదారి నుంచి భీమవరం వెళ్లే రోడ్డును మరో కోటి రూపాయలతో తారురోడ్డుగా అభివృద్ధి చేశారు. దీం తో తమ ఇక్కట్లు తొలగాయంటూ అమ్మవారి భక్తుల తోపాటు రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ రోడ్లను విప్ సామినేని ఉదయభాను శనివారం ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.





నూతనంగా నిర్మించిన భీమవరం-లింగగూడెం, చిల్లకల్లు- భీమవరం వెళ్లే తారు రోడ్లు

అంబేడ్కర్ క్యాంటీన్ ద్వారా ఉచిత భోజనం

కంచికచర్ల : స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం అంబేడ్కర్ క్యాంటీన్ ద్వారా పేదలకు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేశారు. దళిత చైతన్య వేదిక అధ్యక్షులు కన్నెకంటి సజ్జనరావు మాట్లాడుతూ కంచికచర్లలో రోజూ 300 మంది పేదలకు అంబేడ్కర్ క్యాంటీన్ ద్వారా ఉచితంగా భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోని పేదలు, ఇతర ప్రాంతాల నుంచి ఆయా పనులపై వచ్చేవారి కోసం అంబే డ్కర్ క్యాంటీన్ ద్వారా భోజనం అందిస్తున్నట్లు వివరిం చారు. షేక్ గౌస్ పాల్గొన్నారు.



నులి పురుగుల మందుల పంపిణీ

జగ్గయ్యపేట: జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా శుక్రవా రం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల్లో బూచవరం ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణకు మం దులను పంపిణీ చేశారు. చిల్లకల్లు జిల్లా పరిషత్ పాఠ శాలలో ఎంపీడీవో రమేష్ బాబు మందులను అందజే శారు. ఆయన మాట్లాడుతూ అల్‌బెండాజోల్ మందులు వేసుకోవడం ద్వారా నులి పురుగుల నివారణతోపాటు రక్తహీనత సమస్య పరిష్కా రమవుతుందన్నారు. వైద్యసి బ్బంది ఒకటి నుంచి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు. బూచవరంలో వైద్యాధికా రులు అనిల్‌కుమార్, స్రవంతి, కీర్తి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు వెంకట్రావ్, అలివేలు, ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.



బూచవరంలో మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ స్రవంతి



అనిగండ్లపాడులో చిన్నారులకు మందులు వేస్తున్న డాక్టర్ సృజన, నాగమణి, జ్యోతిబ్రహ్మం

పెనుగంచిప్రోలు మండలంలో...

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): పందొమ్మిదేళ్ల ఏళ్లలోపు వారికి నులిపురు గులను నిర్మూలించే అల్బెండాజోల్ మాత్రలు వేస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యు రాలు వూట్ల నాగమణి తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారు లకు నులిపురుగుల నివారణ మందులు వేశారు. వైద్యాధికారి సృజన, సర్పంచ్ బి. జ్యోతిబ్రహ్మం, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

120 మందికి వైద్యపరీక్షలు

అనిగండ్లపాడు(పెనుగంచి ప్రోలు): రాష్ట్ర ప్రజలందరికీ కా ర్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితం గా అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి పేర్కొన్నారు. మండలంలోని అనిగండ్లపాడు సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కింద వైద్యశిబిరం నిర్వహిం చారు. 120 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం, వైద్యాధికారి సృజన, గ్రామ కార్యదర్శి సీహెచ్ వీరభద్రరావు, వీఆర్వో ప్రకాష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న జెడ్పీటీసీ నాగమణి, డాక్టర్ సృజన

క్రికెట్ పోటీలు ప్రారంభం

జగ్గయ్యపేట అర్బన్: యువతలో సమైక్యతా భావాలను పెంపొం దించేందుకే క్రీడాపోటీ లు నిర్వహి స్తున్నామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు. స్థానికఆర్టీసీ డిపో గ్రౌం డ్‌లో తన ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న దివంగత సర్దార్ సామినేని విశ్వనాథం, పద్మావతి మెమోరి యల్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభిం చారు. అనంతరం వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడాపోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడ లతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు.



పోటీలను ప్రారంభిస్తున్న సామినేని వెంకట కృష్ణప్రసాద్